**అధికారదర్పంలో ఎందరి నోళ్ళు నొక్కినా అంతరాత్మ నోరు నొక్క చేసిన పనిని ఎలా సమర్థించుకోవడం?**

# సమర్థింపు

మాదిరెడ్డి సులోచన

ఆ రోజు నాకు చాలా గర్వంగా వుంది. ఎవరెస్ట్ యెక్కినంత, నోబుల్ బహుమతి వచ్చినంత........మరింకెంతో ఎంతో ఆనందంగాఉంది. నేను డి.ఇ.ఓ. అయ్యాక చేయబోయే మొదటి ఇంటర్‌వ్యూ-రాత్రంతా కూర్చుని "జనరల్ నాలెడ్జి" అనే హేండ్‌బుక్ తీసుకుని చదివాను. కాండిడేట్‌లను యెలా తికమక పెట్టాలో ఓ ప్రణాళిక తయారుచేసుకుంటున్నాను.

"ఏమండీ!" పాల గ్లాసుతో శ్రీమతి నిలబడింది.

ఆశ్చర్యంగా చూశాను. శోభనపు గదిలో నిలబడిందేమో ఆ పోజులో మళ్ళీ ఏనాడు అంత మధురంగా నవ్వలేదు. కోర్కెలు తీర్చుకోవటం. సంతానం కలగటం. సంసారం చెయ్యటం. ఈతిబాధలతో యాంత్రికంగా గడిచాయి. మళ్ళీ ఇరవై ఏళ్ళకు లక్ష్మి పెళ్ళికూతుర్లా వస్తే ఆశ్చర్యం కలగదూ! లక్ష్మి వచ్చి నా ప్రక్కన చోటు చేసుకుని కూర్చుంది.

"అబ్బ! ఇంకా ఏం పరీక్షలు వ్రాయాలి? పాడు చదువు" అంటూ నా చేతిలోని పుస్తకం లాగి దూరంగా విసిరింది. మృదువుగా నా తల నిమురబోయి. అంతకంటే మృదువుగా, నున్నగా నూనె పూసినట్టున్న బట్టతలచూసి చేయి వెనక్కు లాక్కుంది.

"డి. ఇ. ఓ. అయ్యాక కూడా ఏం చదువండీ?" అన్నది.

"సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంటులో పనిచేస్తున్నావ్, చదువుకు అర్థం తెలియకపోతే ఎలా?" అన్నాను. మా లక్ష్మికి నేను డి. ఇ. ఓ. అయ్యానని ఎక్కడలేని గర్వం. ఆ పదవి సంపాదించటానికి ఎంత గడ్డి కరిచానో అర్థం కాదీ పిచ్చిమొహానికి.

"రేపు మీరు కులపతి మెమోరియల్ కాలేజీలో ఇంటవ్యూకు వెడుతున్నారట కదా!" అన్నది.

"ఇంటర్‌వ్యూకు కాదోయ్! ఇంటర్‌వ్యూ చెయ్యటానికి...."

"ఆఁ....అదే....అదే మన పావనికూడా అప్లై చేసిందండీ!"

"మన పావనా!" విస్మయంగా చూశాను.

"అదేనండీ మా బాబాయి కూతురు.... బావ బావ అంటూ భుజం ఎక్కేది. మీరు పెళ్ళి చేసుకుంటావా అనేవారు...."

"ఆఁ అర్థం అయింది. ఆ చింపిరి జుట్టు పిల్ల ఎం. ఏ. పాసయిందా?"

"మరేమిటనుకున్నారు! సాయంత్రం వచ్చింది. కమిటీ మెంబర్ల కాళ్ళు పట్టుకుంటాను. ప్రభుత్వ ప్రతినిధి బావ ఓ.కె. అంటే చాలునందండీ."

క్షణం ఆలోచించాను. లక్ష్మికి నిజం చెప్పకపోతే జీవితాంతం సాధింపు భరించాలి.

"లక్ష్మీ! నీకు మీపావని ముఖ్యమా, మన సుమతి ముఖ్యమా!" అన్నాను. సుమతి మా పెద్దమ్మాయి. బి.ఏ. ఫైనల్ చదువుతుంది.

"సుమతి తరువాతే ఏదయినా" అన్నది లక్ష్మి.

"ఆసుమతిని దృష్టిలో ఉంచుకునేనల్గురు నడిచే దారినే నడవాల్సి వస్తుంది. కాండిడేట్ ఎంపిక జరిగిపోయింది. రేపు జరిగే ఇంటర్‌వ్యూ నామకార్థం జరుగుంది."

"సుమతికి, దానికేం సంబంధం! అది



సక్రమంగా పాసయితే ఇంక మూడేళ్ళ మాట."

లక్ష్మి ఉద్యోగం ఎలా చేస్తుందోగాని ఒట్టి ట్యూబ్‌లైటు.

"సుమతి వివాహం గురించి నా తాపత్రయం...."

"ఆఁ...." అర్థం అయినట్టు, ప్రశంసాపూర్వకంగా నవ్వింది.

"ఎంత?"

"అది నువ్వు అడగ కూడదు, నేను చెప్పకూడదు." అన్నాను. ఆప్టే తర్కించక వెళ్ళిపోయింది. పాలు గడగడ త్రాగేసి మళ్ళీ చదువు ప్రారంభించేను.

మర్నాడు తీవిగా బల్లమీదున్న కాండిడేట్ల పేర్లు తిరగేశాను. ఒక చోట టక్కున నా చూపులు నిలచిపోయాయి. ఒక ప్రముఖ రచయిత్రి పేరుంది. లిస్ట్‌లో ఆవిడేనా, ఆ పేరుగలవారెవరయినా వున్నారా అని కమిటీ మెంబర్స్‌ను అడిగాను. ఆవిడేనని చెప్పారు.

నా గుండెలో రాయి పడింది. ఈ మహాతల్లి ఏ మంత్రిసత్తముడి రికమండేషనో తెస్తే నా పని అవుతుంది. చక్రం నా చేతిలో వుంది. ఆమె డిగ్రీలు చూశాను. ఎమ్. ఎస్సీ. అని వుంది. గబా గబా నాకు తెలిసిన ఒకటి రెండు అంశాలు కాగితంపై వ్రాసుకున్నాను.

ఒకరొకరు వస్తున్నారు వెడుతున్నారు. ఉండబట్టలేక ప్రిన్సిపాల్‌ను అడిగాను రికమండేషన్ ఏమయినా వుందా అని.

"ఏం లేనట్టుందండీ—ఆమె భర్త వచ్చి ఎందరు అప్లై చేశారని అడిగాడు."

"అయినా రాసుకుని ఏదో సంపాదిస్తున్నప్పుడు మళ్ళీ ఉద్యోగమెందుకు?"

"డబ్బుకోసం కాకపోవచ్చు. ఆమెకు టీచింగ్ అంటే ఇంటరెస్ట్ అని విన్నాను."

"అయితే ఫ్రీగా చెయ్యమనవయ్యా." అన్నాను విసుగా.

రికమండేషన్ లేకుండా ఇంటర్వ్యూకు వస్తుందంటే ఇంత నమ్మకమా తన అర్హతలపై. యోగ్యతలపై.

"కాదు అవసరం కాబోలు" ఓ ఊహ వచ్చింది.

"ఏడ్చింది" ఈసడించాను.

"ఏమిటండీ?" కాలేజీ సెక్రటరీ అడిగాడు.

"ఆ - ఏం లేదు. నెక్స్ట్...." అన్నాను. నేను మొదలే సెలెక్ట్ చేసిన క్యాండిడేట్ వచ్చింది. అన్నీ తెలిసిన ప్రశ్నలే కాబట్టి టక టక జవాబు చెప్పింది.

"గుం....మీరు ఏవయినా అడుగుతారా?" అన్నాను.

కమిటీ మెంబర్లకు అరియర్స్ ఎలా సర్దాలా అనే ఆలోచన వుండి వుంటుంది, అన్యమనస్కంగా వున్నారు.

"ఏం లేవు" అన్నారు.

"మీరు?" యూనివర్సిటీనుంచి వచ్చిన ప్రతినిధులను అడిగాను. అప్పటికి సమయం రాత్రి పది కావస్తుంది. పవళింపు సేవకు సమయం కాబోలు ఆవులిస్తున్నారు. నోటితో చెప్పక ఏం లేదని తలాడించారు. అమ్మయ్య.......ఈసారి విఘ్నేశ్వరుడిని




కేశ సంపదకు

రీటా




స్త్రీలూ పురుషులూ వాడవచ్చును

సూపర్ ఎకానమి (100 ml) సైజులో కూడా వస్తున్నది

డా॥ పి.వి.కె. రావ్, B.A., సెక్స్‌స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ – వైద్యాచార్య, హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగముచిన్నదగుట, శీఘ్రస్కలనము - శుక్ల నష్టము. సుఖ రోగములకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700

SUVARNA

దేవి మిలు

REGD.

బాదండి ముఖ్యంగా అలస్యమైన క్రమముగాకాక పోయిన బాధతో కూడిన, లేక ఆగిపోయినబహిష్టుకు [illegible]

SEALED PACKING [illegible] TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

Mfrs: SEENU & CO., MADRAS-21

తెల్ల మచ్చలు

మా స్వస్తికా బూటి తెల్లమచ్చరంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. 2 నెలలకు ఒక సీసా ఉచితంగా ఇవ్వబడును.

తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని మా 'కేష్‌రంజన్' ఆయుర్వేదిక్ పెంటడ్ ఆయిల్ తెల్లి వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్లి వెంట్రుకలను నల్లవిగా మార్చి అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 12/-.

SHYAM AYURVED BHAVAN (S.5)
P. O. Katri Sarai (Gaya)

బాగానే కొలిచాను. ఒక గండంనిర్విఘ్నంగా గడిచింది. ఆ రచయిత్రి పీడ వదిలిపోతే వంద కొబ్బరికాయలు కాదు కాదు నాలుక కొరుక్కున్నాను. ఒక్కొక్క కొబ్బరికాయ ధర రూపాయికి పైనే వుందాయె. ఒక కొబ్బరికాయ కొట్టాలి ఆ భగవంతుడికి. మరో ఇద్దర్ని చేసేక ఆ రచయిత్రి వచ్చింది. అప్పటికే అందరి కళ్ళూ మూతలు పడుతున్నాయి. నేను మాత్రం చాలా యాక్టివ్‌గా ఉన్నాను.

పేరు అడిగి వారి భాషా పరిజ్ఞానం పసి కట్టాలి.

డిగ్రీ అడిగి వారి జ్ఞాపకశక్తిని అంచనా వెయ్యాలి.

"మీ పేరు?"

ఆవిడ తల యెత్తింది. తననే అడిగినట్టు అక్కడే వున్న ఓ కమిటీ మెంబరు ఆవులిస్తూ "కల్పనాదేవి...." అన్నాడు.

"మీరు ఏ సంవత్సరంలో పాసయ్యారు ఎమ్మెస్సీ?" చెప్పిందావిడ.

"దయచేసి గ్లూకోజు స్ట్రక్చరల్ ఫార్ములా చెబుతారా?"

నాకు తెలుసు నన్నడిగినా చెప్పలేనని.

"సరిగ్గా గుర్తులేదు" అన్నదావిడ.

"మరి పాఠం ఏం చెబుతారు?"

"పాఠం చెప్పే ప్రతివాడికి తెలుసు. మొదట ప్రిపేరయి వెళ్ళాలని...."

"ఓ పదిమంది ఆర్గానిక్ కెమిస్ట్స్ పేర్లు చెబుతారా!"

ఆవిడ తికమక పడింది. నాకు చాలా సంతోషంగా ఉంది చిన్నగా నవ్వుకున్నాను.

"క్లాసు పిల్లలు ఏదయినా ఉద్యమం లేవదీస్తే మీరు ఏం చేస్తారు?"

"ఇప్పుడెలా చెబుతానండీ! పరిస్థితినిబట్టి ఏం చేయాలో అప్పుడే నిర్ణయించుకుంటాను."

"అంటే...."

"ఉద్యమం నా పాఠాలు బాగ లేకా, లేక అధికార దుర్వినియోగంవల్లా...."

"చార్‌మినార్‌కు యెన్నిమెట్లున్నాయి?"

"తెలియదు."

"శ్రీశైలం ప్రాజెక్ట్ ఎన్ని మైళ్ళుంది."

"తెలియదు."

"హైద్రాబాద్‌లో ఎన్ని కాలేజీలున్నాయి?"

"నేను ఎప్పుడూ లెక్కపెట్టలేదు."

ఇలా ఆవిడ జనరల్ నాలెడ్జి పరీక్ష చేశాను. పాపం ఆవిడకు మండిపోయి వుంటుంది.

"మీకు డిగ్రీ ఏ సంవత్సరంలో వచ్చింది?"

"తెలియదు" అన్నది అదే చికాకుతో,

# సీలేరు

అదుగో చూడు ఆ యేరు
పెట్టిన పేరు సీలేరు;
కాదుసుమా సెలయేరు
గలగలపారు పన్నీరు;

ఎగువున సీలేరు—
దిగువున సీలేరు
ఇంకొంచెమేగితే—
ప్రక్కన పొల్లేరు.

కలిపారు నేర్పుతో—ఇంజనీర్లు
నెలకొల్పారు కొండపై—కోనేర్లు;
వేశారు చక్కని - బంధనం;
తీశారు చిక్కటి - ఇంధనం;

కూర్చారు వెలలేని మలుపులు
మార్చారు మనుగడకు తలపులు;
పెంచారు దేశ సౌభాగ్యము
పంచారు జాతి సౌహార్దము;

తీస్తాము దారిద్ర్యాన్ని - ఉరి
చేస్తాము సరికానివన్ని - సరి.

—కోరా

ఆమెను వెళ్ళమన్నాను. ఆవిడ వెళ్ళాక మరో ఇద్దరు వచ్చారు. వాళ్ళను తిక మక పెట్టాను. బేరుబేరు మంటూ వెళ్ళిపోయారు ఇంటర్‌వ్యూ ముగిసేసరికి రాత్రి పదకొండు గంటలయింది. అందరం మేము వేసుకున్న మార్కులు చూశాం. నా కాండిడేట్‌కే ఎక్కువ మార్కులు వచ్చాయి.

"అదికాదు. మీరంతా నా మాటొకటి వినాలి. విదేశాలలో రచయితలు, ఆటగాళ్ళు, పాటగాళ్ళు తమ సంస్థల్లో వుంటేనే గౌరవంగా భావిస్తారు." ఓ యువ కమిటీ మెంబరు అనబోయాడు.

"గాడిద గుడ్డు! వీళ్ళుండి ఉద్ధరించేదేముందండీ? రేపు తెల్లవారిన దగ్గరనుంచీ అక్కడ మీటింగ్. ఇక్కడ సన్మానం అంటూ రోజూ సెలవు అడుగుతారు...."

మరెవరూ మాట్లాడలేదు. ప్రభుత్వ ప్రతినిధిని, రేపు ఏ సహాయం కావాలన్నా నాద్వారానె కావాలి. అందరినోళ్ళు నా అధికారంతో నొక్కేశాను. నా కాండేట్ లెక్చరర్‌గా వచ్చింది. నామాట నేను నిలబెట్టుకున్నాను. ఆమె మాట ఆమె నిలబెట్టుకుంది.

అందరి నోళ్ళు అధికారంతో నొక్కాను కాని, అంతరాత్మ నోరు నొక్కలేక



మద్రాసులో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలను జ్యోతిని వెలిగించడం ద్వారా ప్రారంభిస్తున్న కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ ఎల్. కె. అద్వానిని. సభాధ్యక్షులు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్‌ను ఫొటోలో చూడవచ్చు.

పోయాను. అర్హత దృష్ట్యా. అనుభవం దృష్ట్యా రచయిత్రే ఫస్ట్ రావాలని, రాగల దని తెలుసు. నా పనిని సమర్థించుకోవాలి. ఎలా? దానికో చక్కని మార్గం దొరికింది. మర్నాడు మా ఆఫీసులో సబ్జెక్ట్ వైజ్ ఇన్‌స్పెక్టర్ల మీటింగుంది. మా విద్యాశాఖకు సంబంధించిన విషయాలన్నీ చర్చించాం. అప్పుడు అల్పాహారం వచ్చింది.

"మీ అందరికీ ఓ ఇంటరెస్టింగ్ విషయం చెబుతాను" అన్నాను.

అందరూ ఆసక్తిగా ఇటు తిరిగారు.

"మనిషికి ఎంతవున్నా ఆశ చావదు...."

"ఎవరికి సర్?"

"అదే చెబుతున్నాను. నిన్నో ఇంటర్వ్యూ జరిగింది. మీరు రచయిత్రి కల్పనా దేవి పేరు వినే వుంటారు."

"వినడం ఏమిటి సర్, నాకు టైముండదు కాని మా పిల్లలంతా ఆవిడ ఫ్యాన్స్" అన్నది సూర్యప్రభ.

"ఆ. మా ఆవిడ ఎప్పుడూ చెబుతుంది" అన్నాడు ప్రసాదరావు. నాకు మండుకొచ్చింది.

"ఆ. అదే ఆవిడ నిన్న ఇంటర్వ్యూకు వచ్చింది. ఆశ కాకపోతే ఆవిడకు ఉద్యోగం ఎందుకు? అందుకే ఆవిడను మూడోస్థానంలో వేశాను. మరా ఉద్యోగం అవసరమైన కాండిడేట్‌కిచ్చాను." అన్నాను

ఆవిడ ఇంటర్వ్యూ బాగా చెయ్యలేదని అనలేక. ఎవ్వరూ మాట్లాడలేదు.

"నాకెంత తల బద్దలు కొట్టుకున్నా అర్థం కాని విషయం ఆవిడ ఆ ఉద్యోగానికి తగుదునమ్మా అని రావటం. నేను మాత్రం ఖచ్చితంగా ప్రవర్తించాను. ఓ సంపాదన ఉండగా మళ్ళీ అత్యాశ ఎందుకు?"


"అవును. మరి పేపర్లో అడ్వర్టైజ్ చేసినప్పుడు అలా చేశారా. ఏ సంపాదన లేని నిరుద్యోగులే అప్లయి చేయాలని." శ్రీలక్ష్మి అడిగింది. నేనంటే ఆమెకు మొదటినుంచి గిట్టదు.

"ఆవిడంటే పేరున్న వ్యక్తి కాబట్టి కనుక్కొన్నారు. యెందరు లక్షాధికార్ల పిల్లలు ఉద్యోగాలు చెయ్యడంలేదు. వాళ్ళను అరికడుతున్నారా?" రాఘవరావు అడిగాడు.

నేను బట్టరింగ్‌చేసి పైకి వచ్చానని అతని ఏడ్పు.

"మనము చూడాల్సింది యోగ్యత. అర్హత. వారి వెనుకా ముందులెందుకు? ఆవిడ టీచర్‌గా మంచిపేరు తెచ్చుకుంది. మంచి అడ్మినిస్ట్రేటర్ కూడా...." యెవరో అన్నారు. నాకు మండిపోయింది. ఎప్పుడో తెచ్చుకొన్న బోడిపేరు ఎవడికి కావాలి!

"ఈయనా రెండు చేతులా సంపాదిస్తున్నాడు. భార్యను ఉద్యోగం మాన్పించడెందుకో...." గుస గుసగా అనుకున్నా ఆ మాటలు నా చెవుల్లో పడనే పడ్డాయి. అన్నదెవరో తెలియలేదు. తెలిస్తే?




అప్పుడే ట్రాన్స్‌ఫర్ చెయించేద్దును.... ఉహూఁ! ట్రాన్స్‌ఫర్ అంటే బొత్తిగా భయం లేదు జనానికి. ఇంక్రిమెంట్లు ఆపించాలి. నా పనిని ఒక్కడూ సమర్థించరే దొంగ అసిస్టెంట్లు! నేను ఎంత సమర్థించుకోవాలన్నా ఒక్కరూ సహకరించరు.

"ఆ. ఒకరొకరి ఇంటరెస్ట్. సినిమా పాటలు, మాటలు వ్రాసే వారెందరో మన డిపార్ట్‌మెంటులో ఉన్నారు. ఎందుకండీ ఈ జంజాటం అంటే టీచింగ్‌లో వున్న థ్రిల్ నిర్జీవంగా టేబుల్ ముందు కూర్చుని రాసుకోవటంలో లేదు అంటారు" మరో పండితుడు సెలవిచ్చాడు. నా పనిని నా సహచరుల దగ్గరే సమర్థించుకోలేదు. ప్రజల ముందుకొస్తే. నాకు కోపంగా వుంది. అందరిపై చిరబురలాడుతూ ఇల్లు చేరి ఇల్లాలిపై చిర బురలాడాను.

"నేను కూర్చుని వచ్చినట్టు మాట్లాడతారేమండీ...." లక్ష్మి గంయిమంది.

"తను రెండు చేతులా సంపాదిస్తున్నాడు భార్యను ఉద్యోగం ఎందుకు మానిపించడు?" అజ్ఞాత కంఠం నిలదీసింది. అశాంతిగా వుంది. ఇంత తిని పడుకున్నాను. కళ్ళు మూతలు పడ్డాయి.

"డి. ఇ. ఓ. గారూ!"

ఉలిక్కిపడి లేచేను. ఎదుట చిరునవ్వుతో ఓ స్త్రీ నిల్చుంది.

"ఎవరూ! క....క...." మాట బయటకి రాంది.

"మీరు చేసిన పని సమర్థించుకోవటానికి మీ నోట్లో నన్ను నానబెట్టి. నలిపేస్తున్నారే. ఆ రచయిత్రి కల్పనాదేవిని...."

నా గొంతులో తడి ఆరిపోయింది.

"నేను....నేను ఏం చేయలేదు. మీ పెర్‌ఫార్మెన్స్...."

"బాగాలేదు" నవ్వింది ఫక్కున.

"ఎందుకు ఆత్మవంచన చేసుకుంటారు? ఒక్కసారి పాఠం చెప్పనివ్వండి. మీకంటె. మీ స్టాఫ్‌కన్నా పాఠాలు బాగా చెప్పగలను. అలాగే మీలా ఫైళ్ళు పెండింగ్‌లో పెట్టను అధికారినయితే...."

"ఇంతకీ మీరనేది.." అన్నాను కీచుగా.

"మిమ్మల్ని బాధ్యతగల అధికారిగా మెదలమని. మీరు ఎవర్నో సెలెక్ట్ చేశారు. బావుంది. అదేం అని ఎవరయినా అడిగారా? మీపని సమర్థించుకోవటానికి నన్ను. నా సంపాదనను పదిమందిలో తూలనాడడం ఆఫీసరుగా మీకు తగదని చెబుతున్నాను."

"ఆ....నేనేం అన్నాను?"

"మిమ్మల్ని మీరు సమర్థించుకోవటానికి నన్ను చులకన చెయ్యొద్దు. నన్ను నేను సమర్థించుకోగలను. నాకెందుకా ఉద్యోగం. ఇంటర్‌వ్యూ చేసేవారి నిజాయితీ. యోగ్యత ప్రత్యక్ష్యంగా చూద్దామని. ఇంటర్‌వ్యూకు వెళ్ళానని. కాని అలా అనను. ఆత్మవంచన చేసుకోలేను. ఐ లైక్ టీచింగ్.... ఐ లవ్ మై జాబ్...."

నా తల తిరిగిపోయింది. అమ్మో నా అసిస్టెంట్లు ఎంతపని చేశారు?

"వస్తాను. మీరు చేసిన పని సమర్థింపు కోసం ఇతరులను తెలిసీ తెలియకుండా దూషించకండి. నాకెంత వచ్చినా సక్రమమయిన డబ్బు. అక్రమంగా వచ్చేది అధికంగా ఉంటుంది. వస్తాను గుడ్‌బై...."

"అమ్మయ్య...."అనుకున్నాను.

"ఏమండీ....ఏమయింది?" లక్ష్మి కుదుపులకు కళ్ళు విప్పాను. నుదుట. మెడ క్రింద పట్టిన చెమట తుడుచుకున్నాను.

నా అంతరాత్మే కల్పనాదేవి! అన్న ప్రశ్న నన్ను వేధించసాగింది. లేచి చల్లటి నీళ్ళు తాగాను. ★


## కొత్త సంవత్సరపు బంపర్ ఆఫర్

మొత్తం 94 గల నమూనా

| | | | |
|---|---|---|---|
| 21 | 27 | 20 | 25 |
| 31 | 16 | 29 | 18 |
| 24 | 23 | 26 | 21 |
| 17 | 28 | 19 | 30 |

(అమ్మకము పెంచుట కొరకు పథకం)

మొదటి బహుమతి : మొత్తం సొల్యూషన్ సరియైనది అయినచో ఒక వెయ్యి నగదు. రెండవ బహుమతి : పై మూడు అడ్డ వరుసలలో సరియైనది అయినచో అయిదు వందలు నగదు. మూడవ బహుమతి : సోని సూపర్ డీలక్స్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ 250 లేదా ఎక్కువ ఎంట్రీదారులకు ధర : 270/-లో సగం ధర.

నిబంధనలు : 1. ఖాళీ కాగితముపై 17 నుండి 32 వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి ఎటుకూడినా మొత్తం 98 వచ్చునట్లు వేయాలి. 2. సీల్డుసొల్యూషన్ మా కార్యాలయం వందుంచబడినది. అది ఎమ్. డి.చే స్వయంగా తెరువబడును. 3. ఈ పోటీకి ఎంట్రీ ఫీజు లేనందువల్ల మొదటి మరియు రెండవ బహుమతులు మా సీల్డు సొల్యూషన్‌తో సరిపోయినప్పుడు మాత్రమే ఇవ్వబడును. అట్లు లేనియెడల మొదటి రెండవ బహుమతులుండవు. 4. మూడవ బహుమతి గెలుపొందినవారికి పోస్టేజి,ప్యాకింగ్ ఇన్సూరెన్సు లెదర్ కేస్ ఖర్చులు మొదలయినవి చెల్లించాలి. మూడవ బహుమతి గెలుపొందినవారికి నగదు బహుమతులుండవు. 5. ఒక ఎంట్రీదారుడు ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 6. లావాదేవీలు అలీఘర్ సివిల్ కోర్టునందు మాత్రమే. 7. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపాలి.

ముగింపు తేదీ: 24-2-78 ఫలితం : 26-2-78

MAYUR TRADERS (AJV-98) Jaiganj, ALIGARH-.